11th YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 124 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 9 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 124 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 9 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


HAPPY BIRTHDAY 7

# ఆలమూరి వారి

# ఆడపడుచుకు జన్మదిన

# శుభాకాంక్షలు

Happy Birthday





ఆలమూరి పద్మవతి శ్రీ గీతాంశ కు

జన్మదిన

శుభాకాంక్షలు

ఆలమూరి వారి కుటుంబానికి గారాల పట్టీగా...
నీ చిట్టి చిట్టి అడుగులతో... ఇల్లాంత సందడి చేస్తూ..
నీ.. లే లేత ముద్దు ముద్దు మాటలతో...
మా ఇంటిని రోజు పండుగ వాతవరణంగా మారుస్తూ...
ఆలమూరి వారి కుటుంబానికి మర్చిపోని రోజుగా...
చేసిన రోజు... ఈ రోజు... ఎందుకంటే..!
ఈ రోజు నీవు జన్మించిన రోజు...
ఈ దైవ సంకల్పం నిజంగా మా కుటుంబానికి,
పండుగ రోజే...
నేటికి 7 వసంతాలు పూర్తి చేసుకున్న
**ఆలమూరి పద్మవతి శ్రీ గీతాంశ** కి
పుట్టిన రోజు శుభాకాంక్షలు
ఇలాగే నిత్యం నీవు నవ్వుతూ...
అందరిని నవ్విస్తూ... నిండు నూరేళ్ళు హాయిగా వర్ధిల్లాలి...
నీవు ఇలాంటి పుట్టినరోజు పండుగలు
మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...

HAPPY BIRTHDAY

నాయనమ్మ శ్రీమతి ఆలమూరి పద్మావతి ,
అమ్మ - నాన్న : ఆలమూరి శ్రీనివాస్, శ్రీమతి గౌతమి
అన్నయ్యలు : శ్రీ హర్ష శ్రీ సాయి కిరీటీ
మరియు
కుటుంబ సభ్యులు

శ్రీ నగర్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంపుటి : 1 సంచిక : 124 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 9 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 124 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 9 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# అది పిచ్చి పని...

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

- అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం
- తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ
- 50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న
- చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ
- రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల
కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- అవగాహన లేకుండా అమరావతిపై జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక
- మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు. "ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు

వివరాలు 7లో..

## ఖాళీ అవుతున్న హైదరాబాద్...
# కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



- సంక్రాంతి సెలవులకు సొంతూళ్లకు పయనమవుతున్న జనాలు
- జనసంద్రాన్ని తలపిస్తున్న రైల్వే స్టేషన్లు
- ఇప్పటికే 150 ప్రత్యేక రైళ్లను అనౌన్స్ చేసిన దక్షిణ మధ్య రైల్వే

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవు లు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న

వివరాలు 7లో..

# టేస్ట్ చాలా బాగుంది...
## హల్వా రుచి చూసిన చంద్రబాబు

- గుంటూరు శివార్లలో సరస్ - డ్వాక్రా బజార్ ను సందర్శించిన చంద్రబాబు
- ఒక స్టాల్లో మాడుగుల హల్వాను రుచి చూసిన సీఎం
- ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను పరిశీలించిన వైనం



**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు నగర శివార్లలో నిర్వహిస్తున్న 'సరస్ ఎగ్జిబిషన్ – అఖిల భారత డ్వాక్రా బజార్' ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈరోజు అక్కడకు వెళ్లిన ముఖ్యమంత్రి ప్రదర్శనలో భాగంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను స్వయంగా

వివరాలు 7లో..



## తిలక్ వర్మ త్వరగా
# కోలుకోవాలి

- టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మకు అత్యవసర శస్త్రచికిత్స
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి నారా లోకేశ్
- న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు తిలక్ వర్మ దూరం
- ప్రపంచకప్‌లోనూ ఆడటంపైనా నెలకొన్న సందేహాలు

**పెన్ పవర్ డెస్క్:**టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని

వివరాలు 7లో..

## 'అన్వేష'తో 2026కి శ్రీకారం...
# మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో



- 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా జుూ-చీ1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన

వివరాలు 7లో..

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన...
# సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మూడు రోజుల పర్యటన
- 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో వేడుకలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- జిల్లాలో శాంతిభద్రతలపై అధికారులతో సమీక్షా సమావేశం
- మూడు రోజుల పాటు ఘనంగా తెలుగు సంస్కృతీ సంప్రదాయాల ప్రదర్శన



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు సిద్ధమయ్యారు.నేటి నుంచి (శుక్రవారం) మూడు రోజుల పాటు ఆయన పిఠాపురంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' పేరుతో ముందస్తు సంక్రాంతి సంబరాలను

వివరాలు 7లో..

## తిరుమల రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష..



**పెన్ పవర్ డెస్క్:**రథసప్తమి వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం ముస్తాబవుతోంది. జనవరి 25న జరగనున్న వేడుకల ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం (జనవరి 08) సమీక్షా సమావేశం నిర్వహించారు. వేడుకల వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసినట్లుగానే.. రథ సప్తమి పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

వివరాలు 7లో..



## అమెరికా నౌకలను ముంచేస్తాం...
# రష్యా ఎంపీ వార్నింగ్

- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా
- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనెజువెలాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య

**పెన్ పవర్ డెస్క్:**వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో

వివరాలు 7లో..

# డ్రగ్స్ దందా...
## కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష



- హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు

వివరాలు 7లో..

## సాయిమందిరంలో గురువారం ప్రత్యేక పూజలు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ జనవరొ 8కారంపూడి పట్టణంలోని శ్రీ వీరాంజనేయ సాయిబాబా మందిరంలోఈరోజు గురువారం ఉదయం కాగడ హారతి పంచామృతాల తో అభిషేకం అలంకరణ నీరాజనం మంత్రపుష్ప తీర్థ ప్రసాదం కార్యక్రమం జరిగింది.మధ్యాహ్నం హారతి అనంతరం అన్న ప్రసాదం, మరియుపులిహోర పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయంఅందించిన వారు ఆతుకూరి రమేష్ ధర్మపత్ని రాధా రోహిణి వారి కుటుంబ సభ్యులు మరియు గజవల్లి రామారావు ధర్మపత్ని లక్ష్మి వారి కుటుంబ సభ్యులువారికి సాయి ఆశీస్సులు.అలాగే ప్రతి గురువారం జరిగే అన్నప్రసాద కార్యక్రమాలకు దాతలు సహాయ సహా కారాలు అందించ వలసిన్దిగా అర్చకులు దిలీప్ అయ్యవారు, ధర్మకర్త శంకర్ రావు తెలిపారు.



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# కర్లపాలెం మండలంలో వివిధ ఉన్నత పాఠశాలల్లో ఎస్టీయూ స్టడీ మెటీరియల్ పంపిణీ

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8:

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు రాష్ట్ర శాఖ రూపొందించిన పదో తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్ బుల్లెట్ కీ పాయింట్స్ పుస్తకంను కర్లపాలెం హైస్కూల్ లో ఉపాధ్యాయురాలు ఎమ్. వీర జ్యోతి ఆర్థిక సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు టి. విజయశ్రీ గారు మరియు పెదగొల్లపాలెం హైస్కూల్ లో ఉపాధ్యాయురాలు ఎస్.కె. ఆదంబీ ఆర్థిక సహకారంతో ప్రధానోపాధ్యాయురాలు పి.సుభాషిణి ఆవిష్కరించారు. అనంతరం ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకి సులభతరంగా అర్థమయ్యేలా బుల్లెట్ కీ పాయింట్స్ పుస్తక రూపంలో తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగిస్తుందని అన్నారు,గత పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్టియు రూపొందించిన మెటీరియల్ నుంచి 70 నుంచి 80 శాతం మార్కులు వచ్చాయని ఈసారి ఇంకా మెరుగ్గా 100% మార్కులు వచ్చే విధంగా మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయవాణి కన్వీనర్ ఎన్. బి. సుభాని, కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శిలు వై.గుడేరంకయ్య, ఓ. శ్రీనివాసరావు,ఆర్థిక కార్యదర్శి బి. సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యాయులు బత్తుల సుబ్బారావు, జమీర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, రాజేష్, పోలీస్ రావు, విమలమ్మ, ప్రసన్న లక్ష్మ ఎస్.ఉదయ్ కుమార్, ఫ్రాన్సిస్, రాజేష్, శ్రీనివాసరావు, రాహుల్ దత్తు, బాపూజీ రెడ్డి, భవాని దేవి, సుబ్బారెడ్డి, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలను ప్రశ్నిస్తే రౌడీషీటర్, పీడీ యాక్ట్ ఓపెన్ చేస్తున్న కూటమి ప్రభుత్వం:

### -ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనవరి 9న ఐక్య విద్యార్థి యువజన సంఘాల-రాష్ట్రవ్యాప్త నిరసనలు




పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8:

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారని అక్కువతో విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై రౌడీషీట్, పిడి యాక్ట్ లు పెట్టడం దుర్మార్గమని వాటిని వెంటనే ఎత్తివేయాలని ఏఐవైఎఫ్, వైసిపీ విద్యార్థి యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయం నందు విద్యార్థి, యువజన సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలి బాబు, వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచవరపు రవి కుమార్, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సోహిత్ యాదవ్, వైయస్సార్ సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి దొంతిబోయినా జయభారత్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యార్థులకు యువకులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నంలో ధర్నా చేసి ముఖ్యమంత్రి ని ప్రశ్నించారని అక్కసు తో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకుల పైన కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా ఉద్యమాల కేసులను సాకుగా చూపిస్తూ రౌడీషీటర్ ఓపెన్ చేయాలని, మరి కొన్ని జిల్లాల్లో ప్రజాసంఘాల నాయకుల పైన పిడి యాక్ట్ నమోదు చేస్తూ అరెస్టులు చేయడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తా ఉందా ? లేదా రెడ్ బుక్ పాలన నడుస్తా ఉందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు యువకులు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అడుగుతున్నారే తప్ప గొంతెమ్మ కోరికలు కోరడం లేదని దాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. 2024 ఎన్నికలకు ముందు అధికారం చేపట్టడమే పరమావధిగా విద్యార్థులకి, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 100 రోజుల్లో చెల్లిస్తామని, ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్, దాంతో పాటుగా ప్రతినెలా నిరుద్యోగ భృతి కింద రూ.3,000 ఇస్తామని, రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 18 నెలలు గడుస్తున్నా విద్యార్థులను, యువకులను పట్టించుకోకుండా రంగురంగుల ప్రకటనలతో కాలయాపన చేస్తా ఉంటే, కడుపు మండిన విద్యార్థులు యువకులు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయండని అడగడం తప్ప అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు ఉంటే అది జీర్ణించుకోలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే విద్యార్థి యువజన సంఘ నాయకుల పై రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తుందని అయితే కూటమి ప్రభుత్వ తాటాకు చప్పులకు విద్యార్థి యువజన సంఘ నాయకులుగా భయపడే ప్రసక్తే లేదు అని వారు ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అలా కాకుండా పోలీస్ వ్యవస్థ చేతులలో ఉందని ఇష్టానుసారంగా విద్యార్థి యువజన సంఘ నాయకులపై, ప్రశ్నించే వారిపై రౌడీ షీటర్ ఓపెన్ చేయిస్తాం అక్రమంగా అరెస్టులు చేస్తామంటే అరెస్టులతో నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని విషయాన్ని కూటమి ప్రభుత్వం గ్రహించాలని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ రెడ్ బుక్ పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులపై పెట్టే రౌడీషీటర్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్యార్థి యువజన నాయకుల పైన విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీ షీటర్ ఎత్తివేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, వైయస్సార్ విద్యారి విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ పర్వేజ్,ఆవుల గోపి,ఐలా యేసు బాబు,వైయస్సార్ యువజన విభాగం, ఏఐవైఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు టీ 10 క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

???పెన్ పవర్, గుంటూరు, జనవరి, 08.

గుంటూరు జిల్లాలో యువతలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించనున్న గుంటూరు టీ 10 క్రికెట్ లీగ్కు సంబంధించిన పోస్టర్ను గుంటూరు వెస్ట్ శాసనసభ్యులు గల్లా మాధవి నేడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ టీ 10 క్రికెట్ లీగ్ను కె. మోహన్ గోపి కృష్ణ, ప్రెసిడెంట్ ఉ పావనిజం అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (పవనిజం అసోసియేషన్ ఏపీ) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ లీగ్ జనవరి 24 నుంచి జనవరి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడనుంది. పోటీలు జేకేసి కాలేజ్ క్రికెట్ గ్రౌండ్, గుంటూరులో జరగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి క్రికెట్ లీగ్లు కీలక పాత్ర పోషిస్తాయని, యువ క్రీడాకారులను ప్రోత్సహించే ప్రతి కార్యక్రమానికి తాను సంపూర్ణ మద్దతు అందిస్తానని




పేర్కొన్నారు.నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ లీగ్ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రతిభావంతులైన యువ క్రికెటర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు. తక్కువ సమయంలో ఉత్కంఠభరితంగా సాగే ు10 ఫార్మాట్కు క్రీడాభిమానుల నుంచి విశేష ఆదరణ ఉంటుందని అన్నారు.ఈ టోర్నమెంట్లో విజేతలు మరియు రన్నరప్ జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు (ప్రైజ్ మనీ) అందజేయడంతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు మెమెంటోలు మరియు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పారుచూరి సంజీవ్ (టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ), మనుకొండ శివ ప్రసాద్ (టీడీపీ వైస్ ప్రెసిడెంట్, గుంటూరు జిల్లా), సత్యం సింగ్ (ఎక్స్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్), జాన్ బాబు, దొవ్వ లక్ష్మయ్య, గోపీ, రాజేష్, కిషోర్, వంశీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దిగ్గజాలు ఆడిన గడ్డపై.. నేటి నుంచి 'సంక్రాంతి క్రికెట్ణ సమరం

### రావినూతలలో 30 ఏళ్ల క్రికెట్ పండగకు సర్వం సిద్ధం - హాజరుకానున్న ప్రముఖులు

అద్దంకి, పెన్ పవర్ జనవరి 8



సంక్రాంతి అంటేనే సంబరాలు.. ఆ సంబరాలకు మరింత జోష్ నింపేది క్రికెట్. ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలోని ఆర్.ఎస్.సి.ఏ స్టేడియం.. మరోసారి అటువంటి ప్రతిష్టాత్మక క్రీడా పండుగకు వేదికైంది. శుక్రవారం నుంచి ఇక్కడ భారీ స్థాయిలో అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఈ స్టేడియానికి రాష్ట్ర క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు 30 ఏళ్లుగా ఇక్కడ నిరంతరాయంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. మొత్తం రూ. 6 లక్షల ప్రైజ్మనీతో ఈ మెగా టోర్నమెంట్ జరుగుతోందని, ప్రథమ బహుమతి రూ. 3లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2లక్షలు తృతీయ బహుమతి రూ. 1లక్ష, ఈ భారీ బహుమతులను సొంతం చేసుకునేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి, ఏపీలోని పలు జిల్లాల నుంచి మొత్తం 16 జట్లు తలపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

#### ఘనమైన చరిత్ర - దిగ్గజాలకు వేదిక



"ఆర్.ఎస్.సి.ఏ మైదానానికి ఘనమైన చరిత్ర ఉంది. టీమిండియా జట్టు ఆటగాడు వేణుగోపాల్ రావు, మాజీ వికెట్ కీపర్ ఉ బీసీసీఐ మాజీ సెలెక్టర్ ఎం.ఎస్.కే ప్రసాద్, రంజీ ప్లేయర్ ఏ.జీ ప్రసాద్ వంటి ఎందరో దిగ్గజాలు గతంలో ఈ స్టేడియంలో ఆడి తమ కెరీర్ను మలుచుకున్నారు"

శుక్రవారం జరిగే ప్రారంభోత్సవానికి రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల. సత్యనారాయణ (సత్య), భారత బ్యాడ్మింటన్ మాజీ కార్యదర్శి పున్నయ్య చౌదరి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ గ్రామానికి చెందిన ప్రముఖ సినీ నటులు గిరిబాబు, కుమారుడు రఘుబాబులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేయనున్నారు. టోర్నమెంట్ కు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఆర్.ఎస్.సి.ఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు (బాబు) తెలిపారు.

# అమరావతి రాజధాని ప్రజల రాజధాని అంటే బాగుంటుంది...

### చింతా మోహన్, కేంద్ర మాజీ మంత్రి,..

పెన్ పవర్, గుంటూరు, జనవరి,08.

చంద్రబాబు తెలుగు మహా సభల్లో అమరావతి దేవతల రాజధాని అని అనడం విడ్డూరంగా ఉంది..గుంటూరు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్న నాకు ఎక్కడా ఒక దేవత కూడా కనపడలేదు

ఒక్క దేవత అయినా కనపడితే మాట్లాడదాం అనుకున్నాను.

మనుషులు, వాళ్ళ కష్టాలు కనబడుతున్నాయి తప్ప, ఎక్కడ దేవతలు కనబడడం లేదు..ఎక్కడైనా రాజధాని నిర్మాణానికి వెయ్యి ఎకరాలు చాలు అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష ఎకరాలు అవసరంలేదు..రాష్ట్రంలో 80% మంది ప్రజలు అమరావతి రాజధానిని కోరుకోవడం లేదు.

వారానికి ఒకసారి ఢిల్లీకి చంద్రబాబు పరుగులు తీస్తున్నాడు.

అమరావతి మరో కర్నూల్ అవుతుందనే అనుమానం కలుగుతోంది.

రాజధాని ప్రాంతంలో రైతులు సంతోషంగా లేరు.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గం.

కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ హృదయంలో నుంచి ఉపాధి హామీ చట్టం పుట్టింది.

దేశ స్వాతంత్రం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయింది.

కారంచేడు, చుండూరు తరహాలో తెలియకుండా అనేక హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయి.

దేశంలో జ్యుడీషియల్ వ్యవస్థ బలహీన పడుతోంది.

కోట్ల రూపాయలు ఉన్న వారి కోసమే కోర్టులు ఉన్నట్లు న్యాయ వ్యవస్థ మారుతోంది.

కోర్టులలో ఆర్థికపరమైన అంశాలు , టెండర్లు, కాంట్రాక్టులు వంటి తగాదాలపై మాత్రమే కేసులు జరుగుతున్నాయి.

సామాజిక న్యాయంపై ఏమాత్రం కోర్టులలో కేసుల విచారణ జరగడం లేదు.సామాజిక స్పృహ తో జడ్జీలు పనిచేయవలసిన అవసరం ఉంది.

రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య స్పష్టంగా కనిపిస్తోంది.

4 వేల పెన్షన్ ఇచ్చి, పేదరికం నిర్మూలన జరగదు. ఉద్యోగాలు, స్వయం ఉపాధికి రుణాలు కేటాయించాలి.

గ్రామాల్లో మూడు పూట్ల భోజనం చేసే పరిస్థితి లేక, ఒక పూట భోజనం చేసి అర్ధాకలితో జీవించే కుటుంబాలు ఉన్నాయి.

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం లేదు.

ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు వచ్చే బడ్జెట్లో కనీసం వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్ పెట్టాలి.

అర్హులైన ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇవ్వాలి.

11 ఏళ్లు వైఎస్ కుటుంబం రాష్ట్రాన్ని పరిపాలించింది. 15 ఏళ్లు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాయలసీమకు చేసింది సున్నా.

జగన్ కి కేసుల భయం, చంద్రబాబు నాయుడు నిధులు కోసం బిజెపికి మద్దతు ఇస్తున్నారు.

వైసిపి, టిడిపి రెండు ప్రాంతీయ పార్టీలు ఏపీలో ఒకరిపై ఒకరు తిట్టుకుంటారు. ఢిల్లీలో కలిసుంటారు. బిజెపికి మద్దతు ఇస్తారు. ఆ మూడు పార్టీలు త్రీ ఇన్ వన్.సమావేశంలో ప్రముఖ దళిత నాయకులు అన్నవరపు కిషోర్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు సజావుగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి8:
చీరాలలోని మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చిందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆన్ లైన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన సేవలు వివరాలు ఉంచాలన్నారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్ లో అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం భావించినట్లుగా ప్రజలకు సక్రమమైన పద్ధతిలో సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం చీరాలలో రెండేళ్లుగా కొనసాగుతుండగా, ఇప్పటివరకు 2001 రిజిస్ట్రేషన్లు అయ్యాయన్నారు. ఆరుగురు సిబ్బంది ఉండగా, వారి హాజరు పట్టికను పరిశీలించారు. బయోమెట్రిక్ యంత్రాన్ని ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ హాజరుకు ప్రాధాన్యత



ఇవ్వాలన్నారు.

వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఎల్ ఎల్ ఆర్, లైసెన్సుల స్వీకరణ దరఖాస్తులు, జారీ విధానాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. కార్యాలయంఅంతా కలియతిరిగారు. ప్రతి గదిలో ఉంచిన పాత దస్త్రాలు, ప్రస్తుతం ఉంచిన దస్త్రాల గదిని నిశితంగా పరిశీలించారు. వాహన పోర్టల్, సారధి పోర్టల్స్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున 15 మంది లైసెన్స్ కొరకు వస్తున్నారని చీరాల మోటార్ వాహనాల తనిఖీ అధికారి కె.రవికుమార్ ఆయన దృష్టికి తెచ్చారు. 378 వాహనాల లైసెన్సులు రెన్యువల్ పొందడానికి ఆన్ లైన్ లో రాగా ఇప్పటికీ పెండింగ్ లో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ పొందడానికి వచ్చిన అభ్యర్థులతోనూ ఆయన మాట్లాడారు. కామన్ సర్వీస్ సెంటర్ లో కట్టిన చలానా పత్రాలను పరిశీలించారు. మధ్యవర్తులు, ఏజెంట్ల వద్దకు ప్రజలు వెళ్లరాదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు నేరుగా తమ మొబైల్ ఫోన్ల నుంచి ఆన్ లైన్ సేవలు పొందవచ్చని అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు తెలుసుకోవడానికే ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. వాహన, సారధి పోర్టల్ ను పరిశీలించామన్నారు. డ్రైవింగ్ పరీక్షల కొరకు ట్రాక్ ఏర్పాటు చేయాలని, కార్యాలయం సొంత భవనంను కేటాయించాలని ఎం వి ఐ కె.రవికుమార్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. చీరాల తనిఖీలకు కలెక్టర్ వచ్చినట్లు సమాచారం అందుకున్న చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్ హుటాహుటినా అక్కడకు చేరుకున్నారు. ఆయన వెంట చీరాల తహసిల్దార్ గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# బల్లికురవలో 'అభివృద్ధి' పర్వం..

### -రూ. 17 కోట్లతో పనులకు శ్రీకారం. -నేడు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన.

### - ఒకే రోజు రూ. 17.14 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అద్దంకి, పెన్ పవర్ జనవరి 8
బల్లికురవ మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభం జరగనుంది. మండల ముఖచిత్రాన్ని మార్చేలా దాదాపు రూ. 17.14 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొననున్నారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి గొట్టిపాటి.. ఆర్అండ్బీ మంత్రితో కలిసి ఈ పర్యటన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. అద్దంకి క్యాంపు కార్యాలయం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మంత్రుల పర్యటన ఉదయం 10:15 గంటల నుంచి మధ్యాహ్నం వరకు సాగనుంది. ఈ సందర్భంగా రూ. 12.8 కోట్లతో రహదారుల అభివృద్ధి, రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా.. రూ. 4 కోట్లతో అద్దంకి-సంతమాగులూరు రోడ్డు విస్తరణ పనులకు, అలాగే రూ. 8.80 కోట్ల భారీ వ్యయంతో పెదజాగర్లమూడి-పూరిమెట్ల రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. అద్దంకి-సంతమాగులూరు రోడ్డులో (కి.మీ 14/10 వద్ద) రూ. 2 కోట్లతో నూతనంగా నిర్మించిన వంతెనను మంత్రులు ప్రారంభిస్తారు. గుంటుపల్లి గ్రామంలో రూ. 50 లక్షలతో నిర్మించిన మండల ప్రజావైద్యశాల భవనాన్ని, బల్లికురవలో రూ. 1.64 కోట్లతో నిర్మించిన కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తారు. కొత్తపాలెంలో రూ. 20 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును మంత్రులు ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ



చేయనున్నారు.
మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలన్నారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారం వేగవంతం చేయాలి -కలెక్టర్

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8:
- కాంపెన్సేషన్ టు విక్టిమ్స్ ఆఫ్ హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీంఉ2022 అమలుపై జిల్లా కలెక్టర్ డా. లో వినోద్ కుమార్ వి. గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదానికి కారణమైన వాహనం ఆచూకీ గుర్తించలేని సందర్భాలను హిట్ అండ్ రన్ కేసులుగా పరిగణిస్తారని తెలిపారు. అటువంటి ప్రమాదాలలో మరణించిన లేదా గాయపడిన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం



ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య, అవి ఏ దశలో పెండింగ్‌లో ఉన్నాయన్న అంశాలను కలెక్టర్ సమీక్షంచారు. పరిహారం మంజూరు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.అదేవిధంగా రవాణా శాఖలో ఆన్‌లైన్ ద్వారా అమలవుతున్న వాహన్, సారథి సేవల పనితీరును కూడా పరిశీలించారు. పర్మిట్లు, పన్నుల చెల్లింపుల విషయంలో ప్రజలకు అందుతున్న సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరంధామ రెడ్డి, బాపట్ల ఆర్‌డీఓ గ్లోరియ, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జున, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ : ప్రత్తిపాటి

### -పల్లె పండుగ పూర్తయ్యేసరికి రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలు మారిపోతాయి.

### పల్లెల అభివృద్ధిలో ముఖ్యమంత్రి సహకారంతో, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారు.

### పలు గ్రామాల్లో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 :
చిలకలూరిపేట: పంచాయతీల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయని, పరిశుభ్రత.. పచ్చదనం.. సామాజిక బాధ్యత పెంపొందించడంతో పాటు..పల్లెల అభివృద్ధిలో ప్రభుత్వ కృషి స్పష్టంగా కనిపిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ప్రత్తిపాటి చిలకలూరిపేట మండలం, గొట్టిపాడు పంచాయతీ పరిధిలోని ఈవూరివారి పాలెం, గోరంట్లవారిపాలెం, నాగభైరుపాలెంలో రూ.7.32 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు పల్లె పండుగ 1.0, 2.0 లతో గ్రామాలకు మహర్దశ..ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పంచాయతీరాజ్ శాఖమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. పల్లె పండుగ 1.0లో భాగంగా ప్రభుత్వం రూ.4,500 కోట్లతో 13,326 గ్రామాల్లో దాదాపు 30,000 అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. పల్లె పండుగ 2.0లో భాగంగా మరోసారి రూ.6,700 కోట్లవరకు కేటాయించిన కూటమి ప్రభుత్వం.. రోడ్లు, డ్రైనేజ్ లు, గోకులం షెడ్లు, సామాజిక భవనాల నిర్మాణం, నీటి కుంటలు తవ్వకం, చెరువుల ఆధునికీకరణ సహా పలురకాల అభివృద్ధి పనులు చేయిస్తోందన్నారు. మొత్తంగా పల్లె పండుగతో రాష్ట్రంలోని గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గ్రామనాయకులంతా ఐక్యంగా ఉండి, తమ గ్రామాలను బాగు చేసుకోవాలని, అభిప్రాయబేధాల కంటే అభివృద్ధే ముఖ్యమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, నాగభైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం, కేతినేని శ్రీనివాసరావు, కొత్త మోహన్ రావు, దండా శ్రీను, సాంబశివరావు, శివ, గ్రామ నాయకులు, ఎంపీడీవో




శ్రీనివాసరావు , వెటర్నరీ డాక్టర్ దీప్తి, ఏపీఓ, అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మత్తు పదార్థాల వినియోగం సమాజానికి నష్టం అవగాహన సదస్సు:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి8:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు బాపట్ల మండల న్యాయ సేవ అధికార సమస్త చైర్మన్ మరియు ఆరవ అదనపు జిల్లా కోర్టు జడ్జి కే శ్యాం బాబు ఆదేశాల మేరకు మత్తు పదార్థాలు దుర్వినియోగం పై వార సదస్సులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల మండలం లోని వెదుళ్ళపల్లి జడ్పీ స్కూల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వలన రోడ్డు ప్రమాదాలలో శరీరాలు భాగాలు పోగొట్టుకొని చివరకు మృత్యువాత పడుతున్నారని, మత్తు పదార్థాల వలన దేశంలోని యువత మృత్యువాత పడుతున్నారని త్రాగటం వలన పేదరికంలోకి నెట్టబడుతున్నారని, శారీరక రోగాలు మానసిక రుగ్మతలు వస్తాయని జ్ఞాపకశక్తి తగ్గడం,డిప్రెషన్, ఆందోళన,ఆత్మహత్య ఆలోచనలు కలుగుతాయని, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతాయని , చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడతారని, మనదేశంలో మొత్తుపదార్థాలు తీసుకుని మృత్యువాత పడుతున్న వారి సంఖ్య ఎక్కువ అవుతుందని, విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, మాదకద్రవ్యాల ప్రభావాలు గురించి పాఠ్యాంశం చేర్చడం మంచిదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య నిపుణుల మధ్య సమన్వయం, రాండమ్ పరీక్షలు నిర్వహించాలని అన్నారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ జై కుమార్, పేరా లీగల్ వాలంటర్ నల్లమోతు శామ్యూల్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శిగా దాసరి చిట్టిబాబు నియామకం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 :
చిలకలూరిపేట: ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజీపీ దాసరి చిట్టిబాబుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి లభించింది. పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ విభాగ సంయుక్త కార్యదర్శిగా చిట్టిబాబును నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి గత రెండు దశాబ్దాలుగా పార్టీ పట్ల విధేయతతో ఉంటూ, న్యాయపరమైన సేవలు అందిస్తున్న ఆయన నిబద్ధతను గుర్తించి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ బాధ్యతను అప్పగించారు. విధేయతకు దక్కిన గుర్తింపు గతంలో ప్రభుత్వ ప్లీడర్‌గా (ఏజిపి) పనిచేసిన చిట్టిబాబు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి న్యాయపరమైన అంశాల్లో చురుకైన పాత్ర పోషించారు. పల్నాడు జిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని, మాజీ మంత్రి విడుదల రజిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఆమె సహకారంతో చిట్టిబాబుకు ఈ రాష్ట్ర స్థాయి పదవి దక్కింది.జగన్‌కు, రజినికి కృతజ్ఞతలు తన నియామకం పట్ల దాసరి చిట్టిబాబు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి పదవిని అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, తనకు రాజకీయంగా అండగా నిలిచిన మాజీ మంత్రి విడుదల రజినికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల స్థానిక పార్టీ నాయకులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో కేసీఆర్ ఆంధ్రాలో జగన్మోహన్ రెడ్డి కావాలి ముఖ్యమంత్రి రెండు రాష్ట్రాలు నాశనం చేయటానికి..

### - రాచకొండ లక్ష్మయ్య..



పెన్ పవర్, గుంటూరు, జనవరి, 08.
ఏదో కొత్త విషయం కనిపెట్టినట్టు
అది కూడా ఇవాళే తెలిసినట్టు.
మాట్లాడుతున్నాడు కేతిరెడ్డి
80 నుంచి 90 శాతం మంది వైసీపీ కార్యకర్తలు కేసీఆర్ గెలవాలని కోరుకుంటు న్నారు, కేతిరెడ్డి అంటున్నాడు. ఇది 2019 ముందు నుంచీ కుల సంఘాల నాయకుల్ని పంపించి రెచ్చగొట్టించడం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల్ని ఆస్తుల పేరుతో బెదిరించడం వరకు ప్రజలకు తెలిసిన విషయాలే కదా ?80 నుంచి 90 శాతం మంది గులాబీ క్యాడర్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాలని కోరుకోవడం పెద్ద వింతేమీ కాదు కదా ?
ఏపీలో తరిమికొట్టిన కంపెనీలన్నీ తెలంగాణాకి రప్పించుకోవచ్చు అనే కదా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాలని కోరుకునేది ?
రాజధాని ఉమన రాష్టంలో అభివృద్ధి లేకపోతే ఆంధ్రోళ్లు అందరూ ఉద్యోగ, ఉపాధి కోసం హైదరాబాదే కదా వలస పోయేది ?అవన్నీ అలా ఉంచితే.పొద్దున్న లేగిస్తే కేసీఆర్, కేటీఆర్ నుంచి హరీష్ రావు వరకు.ఆంధ్రోళ్లు దోపిడీదారులు అంటారు కదా ? అంటే.కేసీఆర్ గెలవాలని కోరుకుంటున్న ఈ వైసీపీ వాళ్ళు.మన ఆంధ్రోళ్లు కాదా ? నిత్యం మన రాజధాని మీద, మన తిండి, ఆచార వ్యవహారాల మీద చులకనగా మాట్లాడే బీఆర్ఎస్ నాయకులు గెలవాలని కోరుకునే ఈ వైసీపీ కార్యకర్తలు. ఆంధ్రోళ్ళా లేక అటూఇటూ కాని వాళ్ళా ? జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు
ఆలోచించు ఆంధ్రుడా

# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షత్ర స్థాయిలో పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 08.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో నిర్వహిస్తున్న సరస్ ఉ 2026 (అఖిల భారత డ్వాక్రా బజార్) కార్యక్రమాన్ని హాజరైన సందర్భంగా, ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు మరియు బందోబస్తును గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ క్షత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సరస్ ప్రాంగణంలో సభా వేదిక, స్టాళ్ల సందర్శన, దుకాణదారులతో వీవీఐపీ సంభాషణకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా తో చర్చించారు. అలాగే సరస్ ప్రాంగణం, సభా వేదిక, స్టాళ్ల ప్రాంతాలు, హెలిప్యాడ్, హెలిప్యాడ్ నుంచి సరస్ ప్రాంగణానికి వీవీఐపీ రాకపోకల మార్గాల్లో చేపట్టిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తో సమీక్షంచారు.అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో ఐజీ , జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై చర్చించారు.



# విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం.. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వరం : ప్రత్తిపాటి

**రాష్ట్ర విద్యారంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్నదే లోకేశ్ లక్ష్యం-మెగా డీఎస్సీ నిర్వహణతో లోకేశ్ సమర్థత తెలిసొచ్చింది**

**విద్యాబోధనతో పాటు.. పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు చురుగ్గా వ్యవహరించాలి**

**పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తొలిస్థానంలో నిలిచిన నియోజకవర్గ విద్యార్థికి రూ.లక్ష ప్రోత్సాహకం**

**ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.వోల శిక్షణా తరగతుల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 :
చిలకలూరిపేట: విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులకు వరమని, రాష్ట్ర విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వారా ఏపీ విద్యారంగాన్ని లోకేశ్ దేశానికే మార్గదర్శిగా నిలుపుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సమర్థుడు, యువకుడైన మంత్రి ఆలోచనలు..చురుకుతనాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర విద్యార్థులు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు రాబట్టి, జాతీయస్థాయిలో ఏపీకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శక్తివంచన లేకుండా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. గురువారం స్థానిక శారదా జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల శిక్షణా తరగతుల్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**మెగా డీఎస్సీ నిర్వహణతో లోకేశ్ సమర్థత తెలిసొచ్చింది**

ప్రభుత్వ పాఠశాలల్ని మోడల్ స్కూళ్లుగా మార్చడం.. అధునాతన మౌలిక వసతుల కల్పన, విద్యా బోధనలో నాణ్యతను పెంపొందించేందుకు లీప్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టడంలో లోకేశ్ సఫలీకృతులు అయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. మెగా డీఎస్సీ నిర్వహణతోనే లోకేశ్ సమర్థత ఏమిటో అందరికీ తెలిసొచ్చిందన్నారు. భవిష్యత్ లో ఏఐ పరిజ్ఞానంపై కూడా విద్యార్థుల్లో అవగాహన పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఈ ఏడాది పది ఫలితాల్లో నియోజకవర్గం, రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు, ఎం.ఈ.వోలు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యార్థుల ఆలోచనలు, అభిరుచిని పసిగట్టి, వారిని తీర్చిదిద్దడంపైనే ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉన్నందునే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోందని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉండటానికి వీల్లేదని, విద్యాబోధనతో పాటు, పాఠశాలల అభివృద్ధిలోనూ ఉపాధ్యాయులు చురుగ్గా స్పందించాలని ప్రత్తిపాటి సూచించారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచే నియోజకవర్గ విద్యార్థికి రూ.లక్ష నగదు ప్రోత్సాహకం అందిస్తామని, సదరు పాఠశాల ప్రదానో పాధ్యాయుల్ని ఘనంగా సన్మానిస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**పది ఫలితాల్లో చిలకలూరిపేటను రాష్ట్రంలోనే ఉత్తమస్థానంలో నిలుపుతాం : డీఈవో**

త్వరలో జరగబోయే పదోతరగతి పరీక్షల్లో నియోజకవర్గ విద్యార్థులు అద్భుతంగా రాణించేలా చూస్తామని,



చిలకలూరిపేటను రాష్ట్రస్థాయిలోనే ఉత్తమ స్థానంలో నిలుపుతామని ఈ సందర్భంగా డీఈవో రామారావు తెలియచేశారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలల్లో బాగా చదివే పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. తప్పకుండా ఎమ్మెల్యే ప్రకటించిన సన్మానం చిలకలూరిపేట ప్రధానోపాధ్యాయులే పొందాలని డీఈవో ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, డీఈవో రామారావు, ఎంఈవో లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే సందర్భంగా 25, 26వ తారీఖులలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మట్టి కుస్తీ పోటీలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 :
చిలకలూరిపేట: పల్నాడు జిల్లా చిలకలూరి పేట లోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ మరియు పల్నాడు జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడునని శ్రీ వీరాంజనేయ మల్లయుద్ధ వ్యాయామశాల చిలకలూరిపేట అధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి సాపా వీర రాఘవులు,కార్యదర్శి బత్తుల సుబ్బారావులు తెలిపారు. స్థానిక పండరీపురం రెండో లైన్లో గల ఏలూరు సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల



సమావేశంలో వారు మాట్లాడుతూ కాటను బట్టి..సీనియర్ పురుషులు (ఓపెన్)కేటగిరీలో 55,60,65, 70,75,80,85 కేజీల వారు 85 కె.జిల వారు 140 కేజీల వారితో చాలెంజ్ పోటీ క్రింద పొట్లాడతారు. సీనియర్ (ఓపెన్ ఉమెన్) 48,52,56,62 కె.జీలు 60 కె.జి. ల వారు 120 కె.జి.ల వారిపై ఓపెన్ చాలెంజ్ లో పొట్లాడిస్తారు... జూనియర్ బాయ్స్ 52,57,61,65,74,86 కె.జిలాల్లో ఓపెన్ కెటగిరిలో 90 నుంచి 120 కె.జి.లలో పొట్లాడతారు... జూనియర్ మహిళలు అయితే 46,50,54,58,62,65 కె.జి.ల వారు ఓపెన్ కేటగిరీలో 65 నుంచి 80 కె.జిల వారితో పొట్లాడతారు.. సినియర్ ఫహిల్వాన్ లకు వయస్సు 19 నుంచి 20 సంవత్సరాలు ఉండాలి. అదే జూనియర్లు అయితే 16 నుంచి 19 వయస్సు కలిగి ఉండాలన్నారు. ఈ పోటీలలో పాల్గొను వారు తప్పని సరిగా ఆధార్ కార్డుతో పాటుగా 2 పాస్ పోర్టు ఫోటోలతో ఆర్.వి.ఎస్. సి.వి.ఎస్ హై స్కూల్ లో ఈ నెల 24వ తరీఖు లోపు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుబోయిన మావో శ్రీనివాసరావు సెల్ నం. 9391077411 వారి వద్ద పేర్లను తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శిలు బోనాల. సంతోష్ కుమార్ పహిల్వాన్, ఆర్జా. పాండు రంగారావులు పాల్గొంటారు. మరిన్ని వివరాల కోసం పాండు రంగారావు.. 7396225080 ను సంప్రదించ గలరు. మొదటిగా 25వ తరీఖు నాడు ముఖ్య అతిధులు కార్యక్రమ ప్రారంభికులు నియోజవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ పహిల్వా ఎస్.కే. కరీముల్లా వైస్ చైర్మన్ పిల్లి. కోటి,చిలకలూరిపేట విద్యా సంఘం చైర్మన్ తేల సుబ్బారావు, జనసేన నియోజకవర్గ ప్రముఖ నాయకులు తోట రాజా రమేష్, మండలనేని చరణ్ తేజ, మున్సిపల్ చైర్మన్ ఎస్.కె రఫాని, బిజెపి పల్నాడు జిల్లా కార్యదర్శి గట్ట హేమ, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. రాధాకృష్ణ, సిపిఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి తాళ్లూరి బాబు రావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం. రాధాకృష్ణ శ్రీ వీరాంజనే య మల్ల యుద్ధ వ్యాయామశాల జాయింట్ సెక్రటరీ మజ్ను ప్రముఖ బాడీ బిల్డర్ ఎస్.కె ఇమ్రాన్ పాల్గొనున్నా రు.. మరుసటి రోజు 26వ తారీఖున సభ ప్రారంభికులు శాసన సభ్యులు మర్రి రాజశేఖర్,అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సరస్ మేళాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 08.
గుంటూరు ఆదర్శనగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి సరస్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే గళ్ళా మాధవి పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న బీసీ భవన్ నిర్మాణాన్ని



తక్షణమే పూర్తి చేయాలని, నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన పీకల వాగును ప్రక్షళన చేసి శాశ్వత పరిష్కారం అందించాలని, అలాగే వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి వినతికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఈ అంశాలపై వెంటనే చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా కలెక్టర్ తమిమా అన్సారీయా ని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షమమే లక్ష్యంగా తమ కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.



# పశు సంపద అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

**-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 8: నరసరావుపేట మండలం పెట్లూరు వారి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ గోకులం షెడ్డుఅబశ్రీశ్రీను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పలు సంక్షమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు వ్యవసాయం మాత్రమే కాకుండా, వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక రంగం కూడా ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుపోషణ ముఖ్య పాత్ర పోషిస్తుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం పశుసంపద అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అయన అన్నారు. మినీ గోకులం షెడ్ల ఏర్పాటు ద్వారా పశువులకు సరైన నివాసం, పోషణ లభిస్తుందని, దీంతో పాలు, పాడి ఉత్పత్తులు పెరిగి రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. పశువుల ఆరోగ్య సంరక్షణకు వెటర్నరీ సేవలు, టీకాలు, మేత సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించబడుతున్నాయని తెలిపారు.
రైతులు అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పశు పోషణను మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రైతులు స్థానికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తూబాడులో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ప్రత్తిపాటి




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 :
నాదెండ్ల: చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీమంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు అందించాలన్న బృహత్ లక్ష్యంతో నాదెండ్ల మండలం తూబాడులో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి రోగులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించి, చెన్నుపాటి సంస్థ పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జిడిసిసి బ్యాంకు చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు నల్లమోతు హరిబాబు, దగ్గుమల్లి సాంబశివరావు, హరిగోపాల్, వెంకటేశ్వర్లు, యాసిన్, డాక్టరులు ఆకుల శివ ప్రసాద్, జి.జ్ఞానేశ్వరి, యనమదల శ్రీ హర్ష, గార్లపాటి శివ శంకర్, సి.హెచ్ రాధిప్రియ, చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టౌన్ 2 సెక్షన్ లలో 30బ్యాచ్‌లుగా విద్యుత్ దాడులు 6,30,000/అపరాధ రుసుము

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 : చిలకలూరిపేట: టౌన్ 2 సెక్షన్ పరిధిలో సి ఆర్ డి ఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ యమ్. శ్రీనివాస్ నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఏడుకొండలు,డీ పి ఈ & విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎ.కరీమ్ ఆధ్వర్యంలో టౌన్ 2 సెక్షన్ లలో 30బ్యాచ్ లుగా విద్యుత్ దాడులు నిర్వహించి అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగము చేసుకుంటున్న 117సర్వీసులకు మొత్తం రు. 6,30,000/- అపరాధ రుసుము వేసినారు 1.అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 5సర్వీస్ లకు రు. 53,000/- విద్యుత్ కనెక్షన్ లేకుండా డైరెక్ట్ గా లైన్ల మీద వేసి వాడుకున్న 2 సర్వీస్ లకు 2,000/- మరియు గృహ వినియోగమునకు విద్యుత్ కనెక్షన్ తీసుకొని వాణిజ్యం నకు వాడుకుంటున్న 7 సర్వీస్ లకు రు. 70,000/-, రీడింగులో తేడా గమనించిన 1 సర్వీస్ కు రు.25,000/-, అదనపు లోడ్ వినియోగించుకుంటున్న 102 సర్వీస్ లకు రు.4,80,000/- మొత్తం రూ 6,30,,000/- అపరాధ రుసుము కింద జరిమానా విధించటం జరిగింది.విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం కింద పరిగణింప బడుతుంది దానికి జైలు శిక్ష కూడా ఉంటుంది. రాబోవు రోజులలో ఉన్నత అధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగం చేసినట్లయితే కేసు లు కూడా బుక్ చేస్తామని తరుచుగా దాడులు నిర్వహిస్తామని వారు చెప్పినారు. ఈ దాడులలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఏ.గురునాధ రావు , యన్ . మల్లికార్జున ప్రసాద్, కె.రవి కుమార్ మరియు 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నట్లు, చిలకలూరిపేట టౌన్ 2 అసిస్టెంట్ ఇంజనీర్ కె.లావణ్య, డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్ తెలిపారు



# ఆవకాయ ఉత్సవాలు... ఆంధ్ర కళాకారులకు అవమానాలు.... వెంకటరమణ పసుపులేటి..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 08.పెద్ద సినిమాలు రేట్లు పెంచి వాళ్ళని సేవ్ చేయటం, చిన్న సినిమాలకు ఆత్మహత్యలు... ఆంధ్ర దేశంలో కళాకారులు లేరా? సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్ అసోసియేషన్, 24క్రాఫ్ట్స్, ఏపీ మా, రచయితల సంఘాలు,..నృత్య కళాకారుల సంఘాలు, నాటకసంస్థలు, గాయనిగాయకులు, కళా రంగంలో ఆరితేరిన ఎందరో ఉంటే ఆవకాయ ఉత్సవాలు అని ఇక్కడ వారిని చిన్న చూపు చూడటం బాగలేదు...మీరు బయట నుండి గొప్ప గొప్ప వారిని ఆహ్వానించ వచ్చు.. కాని వారికన్నా తక్కువవారు ఎవ్వరు లేరు అని గుర్తించండి.. చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేయాలి అని కంకణం కట్టుకుంటే ఆంధ్రప్రదేశ్ కళా కారులకు అవకాశం లేకుండా ఎవరు స్కీమ్ తయారుచేస్తున్నారో.. కాని సీఎం దృష్టిలోకి ఈ విషయాలు పోవాలి.. ఆంధ్రలో ఆఫీస్లు పెట్టుకొని ఆంధ్రలో కళా రంగంఅభివృద్ధి చేయాలని సొంత డబ్బులతో టైం వేస్ట్ చేసుకుంటూ వున్న మా లాంటి నిర్మాతలని, సినీ దర్శకులని, రచయితలని, గుర్తించండి... సినీ పరిశ్రమ ఇక్కడ అభివృద్ధి కావాలి అంటే మేమే శ్రమిస్తున్నాము, మీరు కోట్లు ఖర్చు పెట్టి పిలిచే ఆవకాయ టేస్ట్ కూడా తెలియని వాళ్ళుకాదు మా రాష్ట్రం లో కళా రంగాన్ని ఉద్ధరించేది, సంక్రాంతి సినీ సంబరాలు, అమరావతి సంక్రాంతి కళా వైభోగం, ఇలాంటి పేర్లు లేవా తెలుగు తనం గుర్తు రాలేదా.. ఏదేమైనా ఆంధ్రదేశంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే మాలాంటి నిజాయితీ గల కళాకారులని మీరు గుర్తించక పోతే కళాకారులందరమూ సీఎం దృష్టికి తీసుకోని పోతాం...మీ వెంకటరమణ పసుపులేటి సినీ రచయిత, దర్శకనిర్మాత &ంఱటుఖు అధ్యక్షులు... 9848406129

# అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 8: నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు లోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణం వద్ద గల అన్న క్యాంటీన్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో, ఆహార పదార్థాల నాణ్యత, అలాగే పరిశుభ్రత అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టణంలోని పేదలు, కార్మికులు, ప్రయాణికులు సహా అనేక మంది ప్రజలు అన్న క్యాంటీన్‌పై ఆధారపడ్డారన్నారు. వారికి ఎల్లప్పుడూ శుభ్రమైన, రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాల్సిన బాధ్యత నిర్వాహకులు, సిబ్బందిపై ఉందన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలు, భోజనం వడ్డించే హాల్లు, వంటశాల, నీటి వసతి ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. చెత్తను సక్రమంగా తొలగించడం, దోమలు, ఈగలు లేకుండా తగిన చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. అలాగే సిబ్బంది అందరూ పరిశుభ్రత నిబంధనలను పాటిస్తూ, యూనిఫాం ధరించి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ పథకం ద్వారా ప్రజలకు తక్కువ ధరలో భోజనం అందించడమే లక్ష్యమని గుర్తు చేసిన ఎమ్మెల్యే, ఈ పథకంపై ప్రజలకు నమ్మకం నిలబెట్టే విధంగా పనిచేయాలని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, లోపాలు కనబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు





# బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు విశ్ను నేషనల్ కాంక్రీట్ కెనూ కాంపిటీషన్ 2026 (2వ ఎడిషన్) లో విజయవంతంగా పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీని తెలంగాణ రాష్ట్రం నర్సాపూర్ లోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జనవరి 7 మరియు 8, 2026 తేదీలలో నిర్వహించారుఈ పోటీలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల తరపునబి. ప్రభు,ఏ. రాజేష్కె. అనీలా ఫైనల్ ఇయర్డి. చందు, విద్యార్థులు పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ పోటీలో విద్యార్థులు కాంక్రీట్తో తయారు చేసిన పడవ రూపకల్పన, నిర్మాణం, తేలికపాటు, బలమూ, మరియు పనితీరును ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇది సివిల్ ఇంజినీరింగ్లోని నిర్మాణ సాంకేతికత, పదార్థ విజ్ఞానం మరియు జట్టు సమన్వయాన్ని పెంపొందించే ఒక ముఖ్యమైన పోటీ.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విభాగాధిపతి డా. టి. చంద్ర శేఖర్ మార్గదర్శకత్వం తో పాటుసహాయ ఆచార్యులు టి. శాంతి సాగర్ మరియు బి. రవి నిరంతరం సహకారం అందించారు.కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ మరియు సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపక బృందం విద్యార్థులను అభినందిస్తూ,




భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ముగిసిన ధనుర్మాస జయంతి ఉత్సవాలు.

రేపల్లె పెన్ పవర్ 81 26.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి.. శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస జయంతి ఉత్సవాలు 81 వ వార్షికోత్సవం ఆరవ రోజుకు చేరి ముగిశాయి.ఉదయం స్వామివారికి సుప్రభాతం, కాగడా హారతి నిర్వహించారు. సాయినాధునకు సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ పూజలో ఆత్మూరి వాళేశ్వరరావు..భవాని,తూనుగుంట్ల గంగాధరరావు..శ్రీవాణి దంపతులు పాల్గొని పూజలను నిర్వహించారు.అనంతరం స్వామివారికి మధ్యాహ్న హారతిని సమర్పించారు. సాధనమండలి బ్రహ్మ విద్యాసం ఆధ్వర్యంలో నారాయణ ఉపనిషత్తు,అమృత బింధో పనిషత్తు,గీతా పారాయణ తత్వము సారాంశము నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నారాయణ సేవ(అన్న ప్రసాద వితరణ) వెయ్యి మందికి నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, మెంటా సాంబశివరావు, కూరాళ్ళ రవికుమార్,బూర్లే కిరణ్ కుమార్,బట్టు రమేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు.

# దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి:

## - పొన్నపల్లి సత్యనారాయణ

రేపల్లె పెన్ పవర్ 8 1 26..:సమరసత సేవా ఫౌండేషన్




భట్టిప్రోలు మండల సమావేశం శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానం ఆవరణంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారుజామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నగర సంకీర్తన మేలుకొలుపు ముగింపు కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 12వ తేదీ వివేకానంద జయంతి నిర్వహిస్తామన్నారు.12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు.15,29 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ప్రతి గ్రామంలో భారతమాత ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ వేల్పురి శ్రీనివాసరావు, వామనపల్లి కోటేశ్వరరావు,మాచర్ల రంగారావు,కొసనం భాస్కర వెంకటరమణ, మురుగుడు శ్రీనివాసరావు, చందులూరి నరసింహారావు, రామిశెట్టి సత్యమోహనరావు మాచర్ల తులసి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కలియుగంలో హరినామ సంకీర్తన ద్వారా ముక్తి:

## -ఇస్కాన్ ప్రభూజి కీర్తి రాజ్ దాస్

రేపల్లె పెన్ పవర్ 8 1 26ఐలవరం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న నగర సంకీర్తనలలో ఇస్కాన్ ప్రభూజి కీర్తి రాజ్ దాస్ తెల్లవారుజామునే పాల్గొని గ్రామ పురవీధులలో నగర సంకీర్తనలు చేశారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వారిని దర్శించుకుని ఆశీర్వచనం పొందారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగంలో హరినామ సంకీర్తన చేయడం ద్వారా భగవంతుని చేరుకోవచ్చని ముక్తిని పొందవచ్చు అని నగర సంకీర్తన ద్వారా గ్రామం మొత్తానికి శుభాలు కలుగుతాయని అన్నారు గోదాదేవి హరినే భక్తగా తలుచుకుంటూ పాసురాలతో హరిని కీర్తిస్తూ స్వామివారిలో ఐక్యమై ముక్తిని పొందిందని అలా వేణుగోపాల స్వామి దేవస్థానంలో గోదా రంగనాయక స్వామి పూజలు నిర్వహించటం అందరికీ శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ దీవి రఘునాథ చక్రవర్తి కొసనం భాస్కర వెంకటరమణ వామనపల్లి కోటేశ్వరరావు పణితపు నాగేశ్వరరావు మాచర్ల రంగారావు జొన్నాదుల సాంబశివరావు జంజనం హేమశంకరరావు కొసనం వాణి, సూర్యావతి తదితరులు పాల్గొన్నారు



# పట్టణ గ్రామాల్లో సంక్రాంతి శోభ.

## -గ్రామాల్లో కనుమరుగవుతున్న డూ... డూ.... బసవన్న లు..

రేపల్లె పెన్ పవర్ . 8.1.26 సంక్రాంతి తెలుగువారి అతిపెద్ద పండుగ.. ఇది పంటల పండుగ. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం. శుభానికి మంచికి సంకేతం.. సాధారణంగా మూడు రోజులు జరుపుకుంటారు భోగి మకర సంక్రాంతి కనుమ. ఈ పండుగ లో భోగి మంటలు. కొత్త బియ్యంతో పొంగలి. పిండి వంటలు గొబ్బెమ్మలు గంగిరెద్దులు హరిదాసులు గాలిపటాలు కోడిపందాలు వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ఉంటాయి ఇది గ్రామీణ సంస్కృతికి ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే పండుగ.. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్ద పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి అయితే ఈ పండుగ పట్టణ పల్లె ప్రాంతాల్లో ఆనందంగా ఉత్సాహంగా సంతోషంగా సందడి వాతావరణం లేకుండా కుటుంబ సభ్యులందరూ బంధుమిత్రులతో కలిసి దూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చి ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు అయితే సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా సన్నాయి ఊదుతూ ఈ పండుగ సమయంలో గంగిరెద్దులు ఆడించేవాళ్లు వస్తూ ఉంటారు అయితే ఈ గంగిరెద్దులు పట్టణ పల్లె ప్రాంతాల్లో రాను రాను కనుమరుగవుతున్నాయి.. అమ్మ అడుక్కునేందుకు రాలేదు మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసేందుకు గంగిరెద్దులను తీసుకుని సన్నాయి మ్రోగిస్తూ మీ ఇంటికి వచ్చాం శుభం కలగాలి అంటూ గంగిరెద్దు వెంట తీసుకుని వచ్చిన వ్యక్తి అనే మాటలు నేడు వినిపించడం లేదు.. వస్తు.. ధన వస్త్రాలు తమ వంతు గంగిరెద్దుల వాళ్లకు ఇంటి యజమానులు ఉడత భక్తిగా తమ సహాయాన్ని అందిస్తూ ఉంటారు అలాంటి బసవన్నలు గంగిరెద్దులు వారు ప్రస్తుతం ఎక్కడో కొంతమంది ఈ సంక్రాంతి పండుగ సమయంలో పట్టణ పల్లె ప్రాంతాల్లో అరుదుగా కనిపిస్తున్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది..

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడికి జైలు శిక్ష:.. జరిమానా.

. రేపల్లె పెన్ పవర్ .. 8 1 26 రేపల్లె ఆర్టీసీ. డిపో లో గతములో రేపల్లె డిపో మేనేజర్ గా పని చేసిన వై అప్పాజీ అను అతనినిఆర్టీసీ డ్రైవర్ గా పని చేసే కె శ్రీనివాసరాజు అను అతను 08.10.2021 వ తేదీన తిట్టి కులం పేరుతొ దూషించినారని రేపల్లె పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇచ్చినారు. అప్పటి సి ఐ..సూర్యనారాయణ ఎస్సీ ఎస్టీ యాక్ట్ 2015 కేసు నమోదు చేసినారు. కేసులో దర్యాప్తులో భాగంగా అప్పటి బాపట్ల డి.ఎస్.పి ఏ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ. ఉమామహేశ్వర్ అదేశాల మేరకు రేపల్లె డి.ఎస్.పి. శ్రీనివాసరావు సూచనల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ . ఏ.మల్లికార్జునరావు సాక్షులను సరిఅయిన తర్ఫీదు ఇచ్చి సకాలములో కోర్ట్ లో హాజరు పెట్టి సాక్ష్యం చెప్పించినారు. ఈ కేసు లో కోర్టులో సీనియర్ పీపీ షేక్ మొబీనా బేగం ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కేసు విచారణలో భాగంగా నాలుగవ ఏ డీజే.కోర్ట్ గుంటూరు లో జడ్జి ఆర్. శరత్ బాబు పైన తెలిపిన ముద్దాయి పై నేరం నిరూపణ అయినందున అతనికి ఒక సంవత్సరము జైలు శిక్ష 500/- రూపాయలు జరిమానా 6 నెలలు జైలు శిక్ష విధించారని పట్టణ సీఐ మల్లికార్జున రావు తెలిపారు..




# వాట్సప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి..

## -ఎస్ఐ తిరుపతిరావు



రేపల్లె నిజాంపట్నం పెన్ పవర్ 8... 1.2026 వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు సద్విని చేసుకోవాలని నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు సూచించారు బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ద్వారా వాట్సాప్ గవర్నమెంట్ లో ఈ సేవలు ద్వారా ఎఫ్ఐఆర్ డౌన్లోడ్ ఈ చలాన్ చెక్ చెల్లింపు ఈ పిటిషన్ వంటి సేవలను సులభంగా పొందవచ్చు అన్నారు. ప్రజలు 9552300 009 ఫోన్లో సేవ్ చేసి వాట్సాప్ లో హాయ్. అని మెసేజ్ పంపితే అవసరమైన సేవలను పొందవచ్చునని ఎస్ఐ తెలిపారు.



# హైవెండ్ లో రంగవల్లుల పోటీలు:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8
సంక్రాంతి శోభను ప్రతిఒక్కరు తెలుసుకునేందుకు హైవెండ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లు లకు ముగ్గులపోటీలతోపాటు పలు ఆటల
పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని డైరెక్టర్ పెదమల్లు చాంధిని అ న్నారు. హైవెండ్ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో గురువారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, బ్రిక్ గేమ్స్,మార్బుల్ స్పూన్ ఆటల పోటీలను నిర్వహించారు. చిన్నారుల తల్లులు పోటీలు పడి సంక్రాంతి శోభ ఉట్టిపడేవిధంగా ముగ్గులను పలురంగులతో తీర్చి దిద్దారు. పోటీలలో ప్రథమస్థానాన్ని డి.కొండలమ్మ, ద్వితీయ స్థానాన్ని ఎ. సాయిచందన, తృతీ య స్థానాన్ని వెంకట నాగపల్లవి, చతుర్థ స్థానాన్ని కె. ఝాన్సీరాణి, పంచమ స్థానాన్ని ఈపూరి అన్నపూర్ణలు కైవశం చేసుకున్నారు. వీరికే కాకుండా పోటీలలో పాల్గొన్న 70మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులను హైవెండ్ హైస్కూల్ యజమాన్యం అందజేశా రు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ పోటీలను చిన్నారుల తల్లులు, ప్రజలు వీక్షంచి ఆనంద పరవశం చెందారు. కార్యక్ర మాలను చైర్మన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్లు వెంకటజ్యోతి, చాందిని, సాయిమహేంద్రబాబు, అంజనేయప్రసాద్ లు పర్యవేక్షంచారు.

# ఒడిశా కూలీ ఆత్మహత్య

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 08 : నాదెండ్ల : ఉపాధి కోసం వలస వచ్చిన ఓ యువకుడు మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన పల్నాడు జిల్లాలో వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా కన్పడ గ్రామానికి చెందిన దేవదత్త మాలిక్ (24) మూడు నెలల క్రితం గణపవరంలోని ప్రసన్న వంశీకృష్ణ స్పిన్నింగ్ మిల్లులో ఉద్యోగం కోసం వచ్చాడు. ఒంటరితనం, మనస్తాపంతో ఈ నెల 7వ తేదీన యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సంఘటన స్థలంలో "నా మరణానికి ఎవరూ కారణం కాదు" అని పేర్కొన్న సూసైడ్ నోట్ లభ్యమైంది. మృతుడి సోదరుడు షీబా ప్రసాద్ మాలిక్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



# చాట్రగడ్డ...కామరాజు గడ్డ గ్రామాల్లో.. పోలం పిలుస్తుంది కార్యక్రమం...

. రేపల్లె రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి.. 8 1 26..రేపల్లె మండలం చాట్ర గడ్డ కామరాజుగడ్డ రైతుసేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ అపరాలు.. మొక్కజొన్న పంటలు 20 నుంచి 30 రోజుల దశలో ఉన్నాయని ఎక్కడైతే రసం పీల్చుపురుగులు ఉధృతే ఎక్కువగా ఉన్నచోట ఎకరాకు ఒక లీటర్ నీటికి ఎస్టిమాఫ్రైడ్ మందును 250 గ్రాములు ఎకరాకు లేదా ఇమిడా క్లోప్రిడ్ మందును 250 ఎం ఎల్.ఎకరానికి వాడుకోవాలని మొక్కజొన్న లో పురుగు కొరకు ఇమామెక్టిన్ బెంజోయిట్ 250 గ్రాములు ఎకరాకు అని తెలిపారు ఈ కార్యక్రమంలో విఏఏ లు బిందు, భువనేశ్వరి వీఆర్వో లు పంచాయతీ కార్యదర్శి గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

రేపల్లె నిజాంపట్నం రాయలసీమ వర్షం న్యూస్ ప్రతినిధి . 8.1.26. ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని గ్రామాల్లో మండలాల్లో విస్తరింప చేయడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయరాజు తెలిపారు దీనిలో భాగంగా కొన్ని గ్రామాల్లో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగిన వారికి అవగాహన కల్పించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కల్లిఫలం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై దిగుబడులు సాధించిన రైతును సత్కరించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీ పంటలో అంతర పంటలు వేయడం . దానికి సంబంధించిన బయో ఇన్పుట్స్ తయారీ మీద రైతులకు అవగాహన కల్పించారు మండల కోఆర్డినేటర్ ఏమినేని శివకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని జీవన ఎరువుల ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవచ్చునని సూచించారు పంచాయతీ కార్యదర్శి సౌందర్య ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు..

# కోడి పందేలు ,పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరం

## -: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె పెన్ పవర్
సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, తెలిపారు.
స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోళ్లకు కాలికి కత్తులు కట్టడం గాయాలు చేయడం మూగ జీవులకు హాని కలిగించి ఆనందించడం మూగజీవాలపై పందేలు కాయడం నేరం అవుతుందన్నారు. కోడి పందేలు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి పై సెక్షన్ 10 - ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ 1974 మరియు సెక్షన్ 34- జంతుహింస నివారణ చట్టం 1960 ల ప్రకారం చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ తో పాటుగా పశుసంమిధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం ఉ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మ,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావ్,డి ఎస్ పి. ఆవిష్కరించారు

## ఎడిటర్ వ్యూ

# హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల సంఘాన్ని కేంద్రప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'(ఎస్ ఐ ఆర్) పేరుతో తమకు ఇష్టం లేని వారి ఓటు హక్కును తొలగించేస్తోంది. 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం' పేరులో గాంధీజీ పేరును తొలగించేశారు. జాతిపితని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా కేంద్రంలోని పాలకపార్టీ సోదర సంస్థ భజరంగ్ నేతలు కొనియాడుతున్నారు. దేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి కాకుండా, ఆర్ ఎస్ ఎష్ ఆలోచనకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో అనేక మంది ఖైదీలు విచారణకు నోచుకోకుండా, కనీసం బెయిల్ దొరక్కుండా, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. పార్కిన్ సన్ తో బాధపడుతూ, స్ట్రా గ్లాసుక్కూ డా నోచుకోని స్టాన్ స్వామి జైల్లోనే మరణించాడు. బీమా కోరే గాన్ కేసులో అరెస్టయిన ప్రజాన్యాయవాది సురేంద్ర గాడ్గింగ్ పోలీసు కస్టడీలో ఉండగానే గుండెపోటుకు గురయినా, బెయిల్ ఇవ్వకుండా ఏడేళ్ళకు పైగా జైల్లోనే నిర్బంధించారు. తొంభైశాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను అయిదు సంవత్సరాలకు పైగా జైల్లో నిర్బంధించారు. నిర్దోషిగా విడుదలైనప్పటికీ, జైల్లో పెట్టిన బాధల వల్ల ఆరు నెలలకే ఆయన మృతి చెందారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ కూడా అయిదు సంవత్సరాలుగా బెయిల్ దొరకకుండా జైల్లోనే ఉన్నాడు. ప్రభుత్వ వాదనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది ఖైదీలకు బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానాలు నిరాకరిస్తున్నాయి.

ఉత్తర్ ప్రదేశ్ లోని ఉన్నవ్ గ్రామంలో పదిహేడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెగార్ కు ట్రయల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇతనికి మాత్రం ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయ వ్యవస్థ పరువు నిలబెట్టు కోవడానికి సుప్రీం కోర్టు అతని బెయిల్ ను రద్దు చేసింది. ప్రధాన మంత్రిపైన వ్యంగ్య చిత్రం వేసిన ఒక కార్టూనిస్టను కూడా అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. న్యాయస్థానాలు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయో వీటిని బట్టి అర్థమవుతోంది. అడవుల నుంచి ఆదివాసీలను తరిమేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలోని అడవులు, కొండలు, గనులు వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేస్తోంది. మైనింగ్ జరుపుతున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీలపై పోలీసు బలగాలతో విరుచుకుపడుతోంది. ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తున్న మావోయిస్టుల తలలకు వెలకడుతూ, 'కగార్' పేరుతో వారిని చంపేస్తోంది. మావోయిస్టులతో చర్చలు జరపండని పౌర, ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతోంది. ఇప్పటికే వందలాది మందిని చంపేసిన కేంద్ర ప్రభుత్వం, జనవరి చివరి కల్లా మావోయిస్టులను తుడిచివేస్తామని డెడ్ లైన్ కూడా పెట్టింది.

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితుల ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేవు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించేస్తున్నారు. అమరావతిలో వ్యవసాయ భూములనే కాకుండా, ఇళ్లను కూడా స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. దీంతో భూములు కోల్పోయిన అన్నదాతలు గుండెపగిలి చచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ అసమ్మతిని అణచివేయడానికి దేశంలో ఉన్న హక్కుల కార్యకర్తలను, మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, కళాకారులను ఏళ్ల తరబడి నిర్బంధిస్తోంది. 'ఉపా' చట్టానికి మరింత పదును పెట్టి ప్రయోగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులపైన ఎన్ ఐ ఏ, సీబీఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు ఇలా భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్ లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సభల్లో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజిక ఉద్యమకారిణి బేలాబాటియా, ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ తదితరులు పాల్గొననున్నారు.

# 'అన్వేష'తో 2026కి శ్రీకారం... మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (జూూూ–చీ1)తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన EOS`N1కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోగంలో స్పెయిన్‌కు చెందిన ఒక స్టార్టప్ అభివృద్ధి చేసిన 'కెస్ట్రెల్ ఇనీషియల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్' (KID) అనే ఒక చిన్న రీ–ఎంట్రీ వాహనాన్ని కూడా పరీక్షిస్తున్నారు. అన్ని ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత ఇది భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోనుంది. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ ప్రయోగం కాగా, రెండు స్ట్రాప్–ఆన్ మోటార్లు కలిగిన పీఎస్ఎల్వీ–డీఎల్ వేరియంట్‌తో ఇది ఐదో ప్రయోగం. చంద్రయాన్–1, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య–ఎల్1 వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రయోగాలను పీఎస్ఎల్వీ విజయవంతంగా పూర్తి చేసింది. కాగా, గత ఏడాది మే నెలలో చేపట్టిన పీఎస్ఎల్వీ–సీ61 ప్రయోగం సాంకేతిక లోపం కారణంగా విఫలమైన విషయం తెలిసిందే.

## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

కువైట్ న్యాయస్థానం మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఇద్దరు భారతీయులకు మరణ శిక్ష విధించింది. హెరాయిన్, మెథాంపె,టమైన్‌లతో పట్టుబడిన ఇద్దరికి అక్కడి న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ, ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని సమాచారం. ఈ మేరకు ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా, దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## ఖాళీ అవుతున్న హైదరాబాద్... కిటకిటలాడుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- 2 పేజి తరువాయి

కుటుంబాలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఉదయం నుంచే సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు ప్రయాణికులు పోటెత్తారు. సికింద్రాబాద్ స్టేషన్ అయితే పూర్తిగా రద్దీతో నిండిపోయింది. లగేజీలు, పిల్లలు, పెద్దలతో జనసంద్రం కనిపించింది. ఈ రద్దీని ముందుగానే అంచనా వేసిన దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే 150 స్పెషల్ ట్రైన్లను అనౌన్స్ చేసింది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి వంటి ఏపీ ప్రాంతాలకు డిమాండ్ ఆకాశాన్నంటడంతో అదనపు సర్వీసులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్ పై ఒత్తిడి తగ్గించేందుకు... జనవరి 7 నుంచి 20 వరకు 27 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ కల్పించారు. దీనివల్ల ఐటీ కారిడార్‌లో ఉండే ఉద్యోగులు సికింద్రాబాద్ రాకుండా

నేరుగా హైటెక్ సిటీలోనే రైలు ఎక్కే సౌకర్యం లభిస్తుంది, ఇది చాలా మందికి భారీ రిలీఫ్‌గా మారింది.

సికింద్రాబాద్ స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న కారణంగా ప్లాట్‌ఫామ్ 10 వైపు పార్కింగ్, ఎగ్జిట్ మార్గాలు మార్చారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అదనపు సిబ్బంది, పోలీసు బలగాలను మోహరించారు. ఇక అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు తీసుకునేవాళ్లు 'రైల్ వన్' యాప్ ద్వారా టికెట్ బుక్ చేసుకుంటే 3 శాతం డిస్కౌంట్ లభిస్తుందని రైల్వే అధికారులు చెప్పారు.

## తిరుమల రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష..

- 2 పేజి తరువాయి

చేయాలని అధికారులకు సూచించారు. టీటీడీ అధికారులు, విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముందస్తుగా భక్తుల రద్దీని అంచనా వేసుకుని ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సమగ్ర బందోబస్తు పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఘాట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను తరలించేలించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇంజినీరింగ్, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కళా బృందాలు, ఎస్వీబీసీ, సోషియల్ మీడియాలో ప్రచారం ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు.

**వాహనసేవల వివరాలు :**

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం.

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం.

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం.

**ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు :**

రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు ప్రత్యేక సేవలు రద్దు చేస్తున్నట్లు అదనపు ఈవో ప్రకటించారు.

కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు

ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాల రద్దు

తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు.

ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

ఈ సమావేశంలో టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణలతో కలిసి రథ సప్తమి రోజున భద్రత, భక్తుల రద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు.

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ కల్యాణ్ పర్యటన... సంక్రాంతి సంబరాలకు శ్రీకారం

- 2 పేజి తరువాయి

లాంఛనంగా ప్రారంభించనున్నారు. పర్యటన వివరాల ప్రకారం, గురువారం రాత్రికి పిఠాపురం చేరుకోనున్న పవన్ కల్యాణ్, శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. కళాశాల మైదానంలో జరగనున్న సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 11:30 గంటలకు నియోజకవర్గంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

ఆ తర్వాత మహోత్సవ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను, ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకిస్తారు. సాయంత్రం, ఇటీవల వర్షాలకు ముంపునకు గురైన పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఇక తన పర్యటనలో రెండో రోజైన శనివారం ఉదయం, గొల్లప్రోలు మండలంలో పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తారు. అక్కడి నుంచి ఉదయం 10:30 గంటలకు కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంటారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిపై పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం వేదికగా మూడు రోజుల పాటు జరగనున్న ఈ సంక్రాంతి మహోత్సవాలను రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేశారు.

మొదటి రోజు (జనవరి 9) హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, జానపద గీతాలు, వీర నాట్యాలు, తప్పెట గుళ్లు, గరగల నృత్యాలు, థింసా, లంబాడీ వంటి గిరిజన, సంప్రదాయ నృత్యాలతో పాటు కూచిపూడి, భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయి.

రెండో రోజు (జనవరి 10)... తొలి రోజు ప్రదర్శనల కొనసాగింపుతో పాటు కేరళకు చెందిన సంప్రదాయ యుద్ధ కళల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇక చివరి రోజు (జనవరి 11) గ్రామీణ జానపద కళాకారుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్‌తో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

## అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- 2 పేజి తరువాయి

జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇదే తీరుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు ఇప్పుడున్న 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి" అని మంత్రి నారాయణ హెచ్చరించారు. అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

## టేస్ట్ చాలా బాగుంది...

- 2 పేజి తరువాయి

పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక స్టాల్లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వాను చంద్రబాబు రుచి చూశారు. టేస్ట్ చాలా బాగుందని ప్రశంసించారు. దీంతో, ఆ స్టాల్ ను ఏర్పాటు చేసిన మహిళలు ఉప్పొంగిపోయారు. అనంతరం ఇతర స్టాళ్లలోని ఉత్పత్తులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెంట కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు ఉన్నారు.

## అమెరికా నౌకలను ముంచేస్తాం... రష్యా ఎంపీ వార్నింగ్

- 2 పేజి తరువాయి

జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా తీరు ఇలాగే కొనసాగితే, వారి కోస్ట్ గార్డ్ పడవలను టార్పిడోలతో ముంచివేయాల్సి వస్తుందని రష్యా చట్టసభ సభ్యుడు ఒకరు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఐస్‌లాండ్‌కు దక్షిణంగా 190 మైళ్ల దూరంలో 'మారినెరా' అనే రష్యన్ ట్యాంకర్‌ను అమెరికా రక్షణ శాఖ, కోస్ట్ గార్డ్ సంయుక్తంగా సీజ్ చేశాయి. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహకరించింది. హెలికాప్టర్ ద్వారా నౌకపైకి దిగిన అమెరికా మెరైన్లు సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో, జెండా లేని 'ఎం/టీ సోఫియా' అనే మరో నౌకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ విడుదల చేసింది. ఈ ఘటనపై రష్యా ఎంపీ అలెక్సీ జురావ్లెవ్ తీవ్రంగా స్పందించారు. "ఏం చేసినా శిక్ష పడదన్న ధీమాతో అమెరికా ఉంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే సైనిక దాడులకు సిద్ధంగా ఉండాలి. అవసరమైతే అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు. ఈ చర్యను 'సముద్రపు దోపిడీ' అని రష్యా అధికారులు అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ సముద్ర చట్టాలను ఉల్లంఘించడమేనని రష్యా రవాణా శాఖ ఖండించింది.

వెనెజువెలా చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలను అమలు చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆంక్షలను తప్పించుకోవడానికి వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్న 'షాడో ఫ్లీట్' నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ తాజా ఘటనతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

## తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలి

- 2 పేజి తరువాయి

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. తిలక్ వర్మకు అత్యవసర శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో లోకేశ్ స్పందించారు. "తిలక్ వర్మ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. కఠిన సమయాలే నిజమైన ఛాంపియన్లను పరీక్షిస్తాయి. నువ్వు మునుపటి కంటే మరింత బలంగా తిరిగి వస్తావన్న నమ్మకం నాకుంది" అని లోకేశ్ పేర్కొన్నారు. విజయ్ హజారే ట్రోఫీ కోసం రాజ్‌కోట్‌లో ఉన్న తిలక్ వర్మకు బుధవారం ఉదయం తీవ్రమైన కడుపునొప్పి రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్కానింగ్ అనంతరం వైద్యులు అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) వైద్య బృందంతో సంప్రదింపులు జరిపిన తర్వాత శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ శస్త్రచికిత్స కారణంగా తిలక్ వర్మ, న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు పూర్తిగా దూరం కానున్నాడు. అంతేకాకుండా, ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లోనూ అతను ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ పరిణామం క్రీడాభిమానులను ఆందోళనకు గురిచేసింది.

# 15 బంతుల్లోనే సర్ఫరాజ్ హాఫ్ సెంచరీ.. విజయ్ హజారే చరిత్రలో ఆల్ టైమ్ రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టెస్ట్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ తనలోని విశ్వ రూపాన్ని బయటపెట్టాడు. తనను టెస్ట్ క్రికెటర్ గా చూసే వారికందరికి దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు. వన్డే ఫార్మాట్ లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని ఆల్ టైం రికార్డ్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. గురువారం (జనవరి 8) పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో సర్ఫరాజ్ విధ్వంసకర బ్యాటింగ్ తో చెలరేగాడు. ఈ మ్యాచ్ లో అభిషేక్ శర్మ వేసిన ఓవర్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో ఏకంగా 30 పరుగులు రాబట్టాడు. ఓవరాల్ గా 20 బంతుల్లోనే 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 62 పరుగులు చేసి ఔటయ్యాడు.

విజయ్ హజారే ట్రోఫీలో 15 బంతుల్లో హాఫ్ సెంచరీ ఆల్ టైం రికార్డ్ కావడం విశేషం. అంతకముందు ఈ రికార్డ్ బరోడాకు చెందిన అథీత్ సేథ్ పేరిట ఉంది. అథీత్ 2020-21 సీజన్ లో ఛత్తీస్ ఘడ్ పై 16 బంతుల్లో ఈ ఘనత సాధించగా.. తాజాగా సర్ఫరాజ్ ఈ రికార్డ్ బ్రేక్ చేసి చరిత్ర సృష్టించాడు. 2026 ఐపీఎల్ మినీ వేలంలో సర్ఫరాజ్ ను చెన్నై సూపర్‌కింగ్స్ దక్కించుకుంది. తొలి రౌండ్ వేలంలో సర్ఫరాజ్‌ను ఎవరూ తీసుకోలేదు. కానీ రెండో రౌండ్‌లో సీఎస్కే అతన్ని బేస్‌ప్రైస్ రూ. 75 లక్షలకు సొంతం చేసుకుంది. ప్రస్తుతం టీమిండియా టెస్ట్ జట్టులో స్థానం కోసం పోరాడుతున్నాడు.

2023లో చివరిసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్ మ్యాచ్ ఆడిన సర్ఫరాజ్‌ను తర్వాతి రెండు సీజన్లలో ఎవరూ తీసుకోలేదు. డొమెస్టిక్ క్రికెట్‌లో మెరుగైన పెర్ఫామెన్స్ చేసినా.. టీమిండియాకు ఎంపిక కాలేదు. దాంతో అతని ఇంటర్నేషనల్ కెరీర్ గందరగోళంలో పడింది. గత ఐపీఎల్ ఎడిషన్లలో సర్ఫరాజ్ బెంగళూరు, పంజాబ్, ఢిల్లీకి ఆడాడు. ఇక టీమిండియా తరఫున ఆరు టెస్ట్‌లు ఆడిన సర్ఫరాజ్ 37.10 సగటుతో 371 రన్స్ చేశాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే సర్ఫరాజ్ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది.

అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో ముంబైపై పంజాబ్ ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ ముంబై బౌలర్ల ధాటికి కేవలం 216 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో ముంబై 215 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ ఖాన్ (62), శ్రేయాస్ అయ్యర్ (45) తప్ప మిగిలిన వారు విఫలమయ్యారు.

# విజయంతో వీడ్కోలు.. కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేసిన ఆసీస్ దిగ్గజ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్, టెస్ట్ స్పెషలిస్ట్ ఉస్మాన్ ఖవాజా తన అంతర్జాతీయర్ క్రికెట్ ను ముగించాడు. యాషెస్ లో భాగంగా గురువారం (జనవరి 9) ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో ఖవాజా తన చివరి ఇన్నింగ్స్ ఆడేశాడు. వారం క్రితమే సిడ్నీ టెస్ట్ తన చివరిదని చెప్పిన ఈ ఆసీస్ ఓపెనర్.. గురువారం మ్యాచ్ ముగిసిన తర్వాత గుడ్ బై చెప్పాడు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్ లో 6 పరుగులు మాత్రమే చేసి జోష్ టంగ్ బౌలింగ్ లో బౌల్డయ్యాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో 17 పరుగులతో సరిపెట్టుకున్నాడు. మ్యాచ్ లో తాను రాణించకపోయినా ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించి ఖవాజాకు గ్రాండ్ గా వీడ్కోలు పలికాడు. కెరీర్ మొత్తం ఓపెనర్ గా గుర్తింపు తెచ్చుకున్న ఖవాజా.. తన చివరి మ్యాచ్ లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. మ్యాచ్ తర్వాత ఈ ఆసీస్ ఓపెనర్ తన ఫ్యామిలీతో గ్రౌండ్ లో చివరిసారిగా కాసేపు సరదాగా గడిపాడు. ఇరు జట్లు ఖవాజాకు గార్డ్ ఆఫ్ హానర్ తో గౌరవించారు. ఆస్ట్రేలియా తరఫున 15 ఏళ్ళ టెస్ట్ క్రికెట్ ఆడి స్టార్ ఓపెనర్ గా పేరొందిన ఉస్మాన్.. తన చివరి ఇన్నింగ్స్ లో ఔటైన తర్వాత ఎమోషనల్ అయ్యాడు. ఇప్పటికే వార్నర్ రూపంలో ఆసీస్ ఓపెనర్ సేవలను కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా ఖవాజా రిటైర్మెంట్ తో ఆసీస్ ఎవరిని రీప్లేస్ మెంట్ చేస్తుందో చూడాలి. ఖవాజా చిన్నతనంలో ఇస్లామాబాద్ నుండి ఆస్ట్రేలియాకు వలస వచ్చాడు. తాను ఒక ముస్లీమ్ గా ఆస్ట్రేలియా జట్టులో స్థానం సంపాదించడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. 2011లో తొలిసారి ఆస్ట్రేలియా తరఫున ఖవాజా టెస్ట్ అరంగేట్రం చేశాడు. అవకాశం వచ్చినప్పుడల్లా ఖవాజా తనను తాను నిరూపించుకొని జట్టులో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. 39 ఏళ్ళ ఈ ఆసీస్ ఓపెనర్ ఓవరాల్ గా 88 టెస్టులు ఆడాడు. 42.66 యావరేజ్ తో 6229 పరుగులు చేశాడు. వీటిలో 16 సెంచరీలు.. 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన తొలి టెస్ట్ సిడ్నీలో ఆడిన ఖవాజా.. చివరి టెస్ట్ కూడా అక్కడే ఆడి విజయంతో ముగించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే గురువారం (జనవరి 8) ఇంగ్లాండ్ తో ముగిసిన ఐదో టెస్టులో 5 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి 4-1 తేడాతో యాషెస్ ను తమ ఖాతాలో వేసుకుంది. ఇంగ్లాండ్ విధించిన 160 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లకు కోల్పోయి ఆస్ట్రేలియా అలవోకగా ఛేజ్ చేసింది. తొలి మూడు టెస్టుల్లో ఆస్ట్రేలియా గెలిస్తే.. నాలుగో టెస్ట్ లో ఇంగ్లాండ్ గెలిచింది. తాజాగా ముగిసిన ఐదో టెస్టులో ఆస్ట్రేలియా గెలిచి 4-1 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్ లో సెంచరీ కొట్టిన హెడ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. సిరీస్ మొత్తం బౌలింగ్ తో చెలరేగిన స్టార్క్ కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

# గోల్డెన్ ఛాన్స్ ఎవరికి: వరల్డ్ కప్‌కు తిలక్ డౌట్.. రేస్‌లో ముగ్గురు క్రికెటర్లు

**టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మ గాయపడ్డాడు. డొమెస్టిక్ క్రికెట్ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్నప్పుడు ఈ హైదరాబాద్ క్రికెటర్ కు గజ్జల్లో గాయమైంది. తిలక్ ను హాస్పిటల్ సర్జరీ చేయడంతో మూడు నుంచి నాలుగు వారాల పాటు రెస్ట్ అవసరం. దీంతో స్వదేశంలో జనవరి 21 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్ కు తిలక్ వర్మ దూరమయ్యాడు. వరల్డ్ కప్ ముందు టీమిండియాకు ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పుకోవాలి. ఒకవేళ వరల్డ్ కప్ సమయానికి ఈ తెలుగు కుర్రాడు ఫిట్ గా లేకపోతే అతని స్థానంలో ఎంపిక కావడానికి రేస్ లో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. వారెవరో ఇప్పుడు చూద్దాం..**




**హైదరాబాద్ పెన్ పవర్:** తిలక్ వర్మ స్థానంలో ఎంపిక కావడానికి ప్రధానంగా రేస్ లో ఉంది శ్రేయాస్ అయ్యర్. ప్రస్తుతం శ్రేయాస్ అయ్యర్ పూర్తి ఫిట్ నెస్ సాధించాడు. ఇటీవలే జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో ఆడి ఫామ్ తో పాటు ఫిట్ నెస్ ను నిరూపించుకున్నాడు. అయ్యర్ కూడా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కావడంతో తిలక్ వర్మ స్థానంలో ఛాన్స్ దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ లో 600 పైగా పరుగులు చేసి సత్తా చాటాడు. పరిస్థితులకు తగ్గట్టుగా బ్యాటింగ్ చేయడంతో పాటు దూకుడుగా ఆడగలడు. అయ్యర్ అనుభవం కూడా ఇండియాకు కలిసొస్తుంది.

**శుభమాన్ గిల్:**
పేలవ ఫామ్ తో టీమిండియా జట్టులో స్థానం కోల్పోయిన శుభమాన్ గిల్ కు మరోసారి భారత జట్టులో అవకాశం దక్కేలా ఉంది. గిల్ క్లాస్ ప్లేయర్. ఒక్కసారి ఫామ్ లోకి వస్తే ఈ పంజాబ్ ప్లేయర్ ను ఆపడం కష్టం. సౌతాఫ్రికాతో సిరీస్ వరకు జట్టులో వైస్ కెప్టెన్ గా కొనసాగిన గిల్ చెత్త ఫామ్ తో అనూహ్యంగా జట్టులో స్థానం కోల్పోయాడు. ఇప్పుడు తిలక్ వర్మకు గాయం కావడంతో ఆ స్థానంలో గిల్ ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఓపెనర్ కావడం గిల్ కు మైనస్ గా మారింది.

**రిషబ్ పంత్:**
టెస్ట్ క్రికెట్ లో అద్భుతంగా రాణిస్తున్న రిషబ్ పంత్.. కొంతకాలంగా భారత వన్డే, టీ 20 జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్నాడు. అయితే ఇప్పుడు గిల్ ముందు సువర్ణావకాశం. తిలక్ వర్మ గాయపడడంతో భారత జట్టులో ఎంపికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయగలగడం.. వికెట్ కీపింగ్ లాంటి విషయాలు పంత్ కు అడ్వాంటేజ్ గా మారింది. 2024 టీ20 వరల్డ్ కప్ లో పంత్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేసి పర్వాలేదనిపించాడు. ప్రస్తుతం ఫామ్ లో లేకపోయినా భారత జట్టు యాజమాన్యం అతనిపై నమ్మకముంచే అవకాశం ఉంది.



మిషా నారంగ్ చిక్ బ్రౌన్ క్రాప్ టాప్‌తో అభిమానులను ఆశ్చర్యపరిచింది

# తెలివైన నిర్ణయం.. బయటపడ్డ రామ్!



సాధారణంగా దర్శక రచయితలు ఒక కథను రాసుకునేటప్పుడు అందులో ఫలానా హీరో హీరోయిన్లను ఊహించుకుంటూ ఆ పాత్రలు రాస్తారు. ఆ తర్వాత ఆయా హీరోల వద్దకు ఆ స్క్రిప్ట్ వెళ్తే నచ్చితే ఓకే చేస్తారు లేకపోతే రిజెక్ట్ చేస్తారు. ఓకే చేసిన సినిమా డిజాస్టర్ గా నిలిచిన సందర్భాలు ఉన్నాయి. మరి కొంతమంది ఆ పాత్రల నుండీ తప్పించుకున్నాక .. ఆ సినిమా హిట్ అయింది అంటే అయ్యో ఈ సినిమాని వదులుకున్నామే అని బాధపడితే.. ఇంకొంత మంది ఆ సినిమా డిజాస్టర్ అయితే మంచి పని అయింది అని ఊపిరి పీల్చుకుంటారు. ఇకపోతే ఇక్కడ హీరో రామ్ మాత్రం తెలివైన నిర్ణయం తీసుకొని విమర్శల నుంచి బయటపడ్డారు మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

ప్రముఖ డైరెక్టర్ కిషోర్ తిరుమల తాజాగా రవితేజ తో భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే చిత్రానికి దర్శకత్వం వహించారు. జనవరి 13న ఈ సినిమా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గరపడిన నేపథ్యంలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టిన ఈయన పలు విషయాలను చెబుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ క్రమంలోనే రఘువరన్ బీటెక్ సినిమా తెలుగులో రామ్ పోతినేని హీరోగా రీమేక్ చేయాలని భావించారని, అయితే చివరి నిమిషంలో నిర్మాతలు ఈ ప్రాజెక్టును వదిలేసి డబ్బింగ్ మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రఘువరన్ బీటెక్ తెలుగు డబ్బింగ్ వెర్షన్ కు సంభాషణలు రాసిన దర్శకుడు కిషోర్ తిరుమల అసలు కథను తెలిపారు. కిషోర్ తిరుమల మాట్లాడుతూ.." రఘువరన్ బీటెక్ చిత్రాన్ని మొదట తెలుగులో రీమేక్ చేయాలనుకున్నారు. అదే సమయంలో నేను శైలజా కి కూడా నాకు ఆమోదం లభించింది. అయితే నేను శైలజ చిత్రంతోనే నేను ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాను. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయం అందుకుంది. అటు రఘువరన్ బీటెక్ సినిమా కూడా మంచి విజయం సాధించింది. తెలుగు ప్రేక్షకులు ధనుష్ ను హృదయపూర్వకంగా స్వాగతించారు. ఆయన వెంటనే స్టార్ గా మారడానికి వీలు కల్పించారు. అయితే దీనిని రామ్ రీమేక్ చేసి ఉంటే ఇంత విజయవంతం అయ్యేది కాదు. ఎందుకంటే ఒరిజినల్ కి రీమేక్ కి మధ్య స్పష్టమైన తేడాలు తలెత్తేవి. అదృష్టవశాత్తు రామ్ తెలివిగా ఈ సినిమా నుండీ వెనక్కి తగ్గి విమర్శల నుండి తప్పించుకున్నాడు అంటూ కిషోర్ తిరుమల చెప్పుకొచ్చారు ఇకపోతే ఆ తర్వాత కిషోర్ తిరుమల రామ్ తో ఉన్నది ఒకటే జిందగీ సినిమా చేశారు.



ప్రకృతి పావని: టాలెంట్, బ్యూటీ & ఇన్‌స్టాగ్రామ్ చార్మ్ కంబైన్డ్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com